www.siddipetpower.com


# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 143 | హైదరాబాద్ | మంగళవారం | 16-09-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## సెప్టెంబర్ 17 విమోచనం కాదు.. బరాబర్ విలీనమే



**సిద్దిపేట పవర్, హైదరాబాద్ :** స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు, తెలంగాణ ప్రజలను మభ్య పెట్టేందుకు బీజేపీ కొత్త రాగం ఎత్తుకున్నదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వీ.హనుమంత రావు తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సెప్టెంబర్ 17 గురించి మాట్లాడే అర్హత బీజేపీకి ఏమాత్రం లేదని అన్నారు. సెప్టెంబర్ 17 విమోచనం కాదు.. బరాబర్ విలీనమే అని స్పష్టం చేశారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టడం బీజేపీ నేతలకు అలవాటే అని విమర్శించారు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందడం వారికి పరిపాటిగా మారిందని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినా తెలంగాణ ప్రజలు అమయకులు కాదు.. చైతన్యవంతులు అని చెప్పారు. ఇదిలా ఉంటే.. కేంద్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో ఈనెల 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు నిర్వహించేందుకు తెలంగాణ బీజేపీ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నది. ఈ వేడుకలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, గజేంద్ర సింగ్ షెకావత్, బండి సంజయ్ , మహారాష్ట్ర మంత్రులు, రాష్ట్ర పార్టీ నాయకులు హాజరుకానున్నారు. అంతేకాదు.. పరేడ్ గ్రౌండ్ సమీపంలోని కంటోన్మెంట్ పార్కులో దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో కోత!..

## ఎఫ్‌సీఐ వానకాలం టార్గెట్ 52 లక్షల టన్నులే!

- ఈ మేరకు సివిల్ సప్లయ్ అధికారులకు సమాచారం
- అంతకు మించితే.. ఆ తర్వాత ఆలోచిద్దామని జవాబు
- సుమారు 150 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశం
- మిగిలిన కోటి టన్నుల పరిస్థితేమిటనేది ప్రశ్నార్థకం
- 500 బోనస్ ఎగ్గొట్టేందుకే కొనుగోళ్లలో కోతలా?



**హైదరాబాద్ సెప్టెంబర్ 15(సిద్దిపేట పవర్):**

వానకాలం ధాన్యం కొనుగోళ్లలో కోతలు తప్పవా? రైతులు పండించిన మొత్తం ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయదా? అంటే ఔను అనే అంటున్నాయి సివిల్‌సప్లయ్ వర్గాలు. ఈ వానకాలం ధాన్యం కొనుగోళ్లలో భారీ కోత పెడుతున్నట్టు తెలిసింది. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు మాత్రమే అంగీకరించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర సవిల్ సప్లయ్ అధికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. వానకాలం ధాన్యం కొనుగోళ్లపై ఇటీవల ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) రాష్ట్ర సివిల్ సప్లయ్ అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా కేంద్రం తరఫున కొనుగోలు చేసే ధాన్యం వివరాలను రాష్ట్ర అధికారులకు తెలియజేసినట్టు సమాచారం. ఒకవేళ ఈ సీజన్‌లో 52 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేయాలనే నిర్ణయం ఫైనల్ అయితే... రాష్ట్రంలో రైతుల నెత్తిన

..మిగతా 2లో

## ప్రైవేట్ కాలేజీలు మూతపడే పరిస్థితి

- యాజమాన్యాలు రోడ్డున పడేలా ఉన్నాయి
- జీతాలు ఇవ్వలేక సిబ్బందికి ఇబ్బందులు
- ఫీజ్ రీయింబర్స్ మెంట్ పై సర్కార్‌కు స్పష్టత కొరవడింది
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు




**హైదరాబాద్ సెప్టెంబర్ 15(సిద్దిపేట పవర్):**

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల కారణంగా ప్రైవేట్ కాలేజీలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాల నిర్ణయానికి బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఫీజు రీయింబర్స్ మెంట్ లేక ప్రైవేట్ యాజమాన్యాలు రోడ్డున పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వానికి

..మిగతా 2లో

## పెద్దల కమాల్.. పేదల భూములు ఢమాల్!..

అధికార పార్టీ నేతల కోసం రీజినల్ రింగ్ రోడ్డు అష్ట వంకరలు!




3

- కాంగ్రెస్ నేతల కోసం మార్పులు.. 'బిగ్ బ్రదర్స్' భూ దందా!!
- రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో వేల ఎకరాల 'అసైన్డ్'కు ఎసరు
- మాడ్గులలో 'ముఖ్య'నేత బంధువుల పొలంలోంచి రింగ్ రోడ్డు దాన్ని తప్పించి, రైతుల భూములపైకి మళ్లిస్తూ కొత్త అలైన్‌మెంట్
- మరో రెండుచోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోసం మెలితిరిగిన 'రింగ్'
- వికారాబాద్ పరిధిలో ఏకంగా 7 కిలోమీటర్లు జరిగిన రహదారి
- గతంలో ఓ మాజీ ఎంపీకి చెందిన 200 ఎకరాలపై ప్రభావం ఆయన భూముల్ని కాపాడేందుకు రెండోసారి 5 కి.మీ పక్కకు
- ఈసారి ముగ్గురు కాంగ్రెస్ నేతల భూముల్లోంచి ట్రిపుల్ ఆర్ వారినీ తప్పించేందుకు మరో 2 కి.మీ జరిగిన అలైన్‌మెంట్
- రింగు రోడ్డు అలైన్ మెంట్‌కు.. కాంగ్రెస్‌కు అవినాభావ

గతంలో కాంగ్రెస్ హయాంలో ఔటర్ రింగురోడ్డు అలైన్‌మెంట్ నాట్యమాడినట్టుగానే ఇప్పుడు రీజినల్ రింగురోడ్డు ఉరఫ్ ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్ కూడా ఇదేరీతిన పెద్దోళ్ల భూముల్లోంచి మారి బక్క రైతుల భూములను చెరబట్టింది. ట్రిపుల్‌ఆర్ తాజా అలైన్‌మెంట్‌లో మార్పుల వెనుక.. 'ముఖ్య'నేత సహా పలువురు కాంగ్రెస్ నాయకులకు లబ్ధి చేకూర్చడమే అసలు మతలబు!!

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు 20% కమీషన్లా?

- ఫీజు బకాయిల విడుదలకు 20% కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని కవిత ఆరోపణ
- 'కమీషన్ల సర్కారు' వల్లే బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఫైర్
- కాలేజీలు మూతపడితే ఆడపిల్లల చదువులు ఆగిపోతాయని ఆందోళన



**హైదరాబాద్ సెప్టెంబర్ 15(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు ప్రభుత్వం 20 శాతం కమీషన్లు డిమాండ్ చేస్తోందంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. కమీషన్ల కోసమే కాంగ్రెస్ సర్కారు ఉద్దేశపూర్వకంగా బకాయిలను నిలిపివేసిందని, ఈ వైఖరి రాష్ట్రంలోని ఆడపిల్లల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతా ద్వారా ఆమె ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.

ప్రభుత్వం నుంచి బకాయిలు విడుదల కావాలంటే 20 శాత

..మిగతా 2లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలి



2

- శాసనసభ అదనపు కార్యదర్శిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- 10 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లిన బీఆర్ఎస్
- మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పిందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

## కేసీఆర్‌కు, మీకు తేడా ఏముంది?..

రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- ఫీజు రీయంబర్స్ మెంట్ బ్రాండ్ అంబాసిడర్లని చంకలు గుద్దుకున్నారు కదా?
- మీ నిర్వాకంవల్లే 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైన కన్పిస్తలేదా?
- కేసీఆర్ కు, మీకు తేడా ఏముంది?
- రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్ సెప్టెంబర్ 15(సిద్దిపేట పవర్):**

ఫీజు రీయంబర్స్ మెంట్ బ్రాండ్ అంబాసిడర్లం తామేనని సంకలు గుద్దుకున్న కాంగ్రెస్ నేతల నిర్వాకంవల్లే కాలేజీలు మూతపడి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ, మిస్ వరల్డ్ పోటీల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు కనబడటం లేదా? రాష్ట్ర బడ్జెట్ లో నుండి రూ.8 వేల కోట్ల రూపాయలు చెల్లించలేరా? అంటూ ప్రశ్నించారు. నక్సలైట్లను ఎన్ కౌంటర్ చేయడంపైనా కేంద్ర మంత్రి తీవ్ర స్థాయిలో స్పందించారు. "దేశాన్ని రక్షించే

..మిగతా 2లో



## రూ. 10 కోట్లకు బండి సంజయ్‌పై కేటీఆర్ పరువు నష్టం దావా

- హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించిన కేటీఆర్
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆధారాలు లేకుండా ఆరోపణలు చేశారన్న కేటీఆర్
- లీగల్ నోటీసుకు స్పందించకపోవడంతో కోర్టులో పిటిషన్



**హైదరాబాద్ సెప్టెంబర్ 15(సిద్దిపేట పవర్):**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రూ.10 కోట్ల పరువు నష్టం దావా వేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై బండి సంజయ్ ఎటువంటి

..మిగతా 2లో

## ఒక ఇంట్లో ఉన్నప్పుడు చిన్నచిన్న గొడవలు సహజం.. బజారున పడొద్దు



**హైదరాబాద్ సెప్టెంబర్ 15(సిద్దిపేట పవర్):**

"ఒక ఇంట్లో ఉన్నప్పుడు చిన్నచిన్న గొడవలు సహజం. వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ, బజారున పడి కొట్లాడుకోవద్దు. కలిసికట్టుగా పనిచేయాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు..

..మిగతా 2లో

- విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్న కేటీఆర్
- జూబ్లీహిల్స్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్యలు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం
- హైదరాబాద్ అనాథ అయిపోయిందంటూ ఆవేదన
- వర్షాలకు ముగ్గురు చనిపోయినా మంత్రులు పట్టించుకోలేదని విమర్శ

## తెరపైకి కేసీఆర్ విజిలెన్స్ రిపోర్టు?

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై సీఎం రేవంత్ కీలక చర్చలు
- బీఆర్ఎస్ కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్ వెలికితీత
- ప్రైవేట్ కాలేజీల అవకతవకలపై విద్యార్థి సంఘాల ఆందోళన
- నకిలీ సిబ్బంది, సౌకర్యాల లోపంపై ప్రభుత్వ ఆరా



2

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు 20% కమీషన్లా?

**మొదటిపేజీ తరువాయి**

అడుగుతున్నట్లు కాలేజీల యాజమాన్యాలు తన వద్ద ఆవేదన వ్యక్తం చేశాయని కవిత తెలిపారు. ఏళ్ల తరబడి బిల్లులు చెల్లించకపోవడంతో కళాశాలలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయని, వాటిని నడపలేక యాజమాన్యాలు చేతులెత్తేసే పరిస్థితి వచ్చిందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కమీషన్ల కోసం ప్రభుత్వం ఇలా వ్యవహరించడం వల్ల కాలేజీలు మూతపడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఒకవేళ కళాశాలలు మూతపడితే, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎంతో మంది ఆడపిల్లలు ఉన్నత చదువులకు దూరం కావాల్సి వస్తుందని కవిత ఆవేదన చెందారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, ఎలాంటి షరతులు లేకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల



చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపిస్తున్న కవిత, ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ తరచూ విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే.

# కేసీఆర్ కు, మీకు తేడా ఏముంది?..

**మొదటిపేజీ తరువాయి**

ఆర్మీ, చట్టాన్ని కాపాడే పోలీసుల చేతుల్లోనే తుపాకీ ఉండాలి. అట్లా కాకుండా పర్మిషన్ లేకుండా ఎవరి చేతిలో తుపాకీ ఉన్నా సంఘ విద్రోహ శక్తిగానే భావిస్తాం. అందుకే తుపాకీ విడిచి లొంగిపోవాలని కోరుతున్నాం.

అట్లా కాకుండా తుపాకులతో మేం కాలుస్తూనే ఉంటాం... మీరు మాత్రం చర్చలకు పిలవాల్సిందేనంటే వినే పిరికిపంద ప్రభుత్వం మాది కాదు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో అమిత్ షా నాయకత్వంలో 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించి తీరుతాం''అని స్పష్టం చేశారు. జాతీయ జెండా ఎగరనీయబోమని, ఎన్నికలే జరపనీయబోమని ఏ దేశపోళ్లు అనాలే... మీరే చెప్పాలంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో యూరియా కొరతకు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. సరైన ప్రణాళిక లేకపోవడం, యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నా చర్యల్లేకపోవడంవల్లే ఈ దుస్థితి తలెత్తిందని చెప్పారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ వద్ద ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథరావులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఏమన్నారంటే...

ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంవల్ల రాష్ట్రంలోని 15 నుండి 20 లక్షల మంది విద్యార్థుల జీవితాలు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడింది. గత పదేళ్లపాటు కేసీఆర్ ఫీజు రీయంబర్స్ మెంట్ ఇయ్యక తిప్పలు పెట్టారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కు బ్రాండ్ అంబాసిడర్ మేమేనని ఇన్నాళ్లు సంకలు గుద్దుకున్న కాంగ్రెసోళ్లు 20 నెలలుగా ఆ బకాయిలియ్యకుండా మోసం చేస్తున్నరు. ? కేసీఆర్ కు, మీకు తేడా ఏముంది? పంజాబ్ పోయి చెక్కులిచ్చి బౌన్స్ చేసి తెలంగాణ పరువును బజారున పడేస్తే.... ఈ కాంగ్రెసోళ్లు టోకెన్ల మీద టోకెన్లు ఇస్తూ మోసం చేస్తున్నరే తప్ప పైసా ఇయ్యడం లేదు. కాంగ్రెస్ నమ్మిన పాపానికి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయింది.

ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఆధారపడి ఈ రాష్ట్రంలో ఏటా 15 లక్షల మందికిపైగా పేద విద్యార్థులు డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్, ఎంబీఏ, ఎంసీఏ వంటి ఉన్నత కోర్సులను చదువుకుంటున్నరు. నాలుగైదు ఏళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ పైసలు చెల్లించకపోతే వాళ్ల పరిస్థితి ఏంది? ఫీజు రీయంబర్స్ మెంట్ ఉందనే ఉద్దేశంతోనే ఉన్నత విద్యా కోర్సుల్లో చేరిన విద్యార్థులు ఇయాళ నడిరోడ్డున పడ్డరు. ఫీజుల కట్టకపోవడంవల్ల కాలేజీలు మెడపట్టి బయటకు నెట్టేస్తున్నయి. ఫోర్త్ సిటీ, మూసీ సుందరీకరణ, మిస్ వరల్డ్ పోటీల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్నరు కదా?... పేద విద్యార్థుల కోసం రూ.8 వేల కట్టలేరా? కాలేజీలు బంద్ అయితే విద్యార్థులు ఎటు పోవాలి? ఏం చదువుకోవాలి? వాళ్ల భవిష్యత్తును రోడ్డున పడేస్తారా?

ఇదేనా ఇందిరమ్మ రాజ్యమంటే? కాలేజీ యాజమాన్యాలకు ఆనాడే చెప్పిన. కాంగ్రెస్ టోకెన్ల పేరుతో మోసం చేస్తదే తప్ప మీ గోడు పట్టించుకోదని. ఆనాడు చర్చలకు వెళ్లి వాళ్ల మాటలు నమ్మి కాలేజీ యాజమాన్యాలు మోసపోయాయి. కాలేజీ యాజమన్యాల్లో కొందరు కాంగ్రెస్ తొత్తులు ఉన్నందునే వాళ్లకు ఈ దుస్థితి ఏర్పడింది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నా.

పేదోడు తెలంగాణలో బతకాలంటే భయమైతుంది. రోగమొస్తే కూడా పట్టించుకునే నాథుడే లేకపాయే... ఆరోగ్యశ్రీ పథకం కూడా మాదేనని జబ్బలు చర్చుకున్న కాంగ్రెసోళ్లు ఆరోగ్యశ్రీ బకాయిలు ఇవ్వకపోవడంతో రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రానీయ్యడం లేదు. ఆరోగ్యశ్రీ పై సలియ్యనిదే ఆసుపత్రుల్లోకి అడుగు పెట్టనిచ్చేదే లేదని ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులోళ్లు తెగేసి చెబుతున్నరు. పోనీ సర్కారు దవాఖానాకైనా పోదామంటే సూది లేకపాయే, మందు బిళ్లలు కూడా లేకపాయే. మరి ఏం చేయాలే.... పేదోడికి రోగమొస్తే చావాల్సిందేనా? ఇందుకోసమేనా? కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించింది? ప్రజా సమస్యలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ స్పందించవు. ఏమైనా అంటే కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల స్కాం అంటూ రచ్చ చేస్తూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నయ్.

రైల్వే స్టేషన్ల అభివృద్ధి పేరుతో అదానీ, అంబానీలకు కట్టబెట్టాలని చూస్తున్నారంటూ కమ్యూనిస్టులు చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా.... అభివృద్ధిపై కాకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు కాబట్టే కమ్యూనిస్టులు కాలగర్భంలో కలిసిపోయారు. అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం కాబట్టే 2 సీట్ల నుండి కేంద్రంలో వరుసగా 3 సార్లు అధికారంలోకి వచ్చినం.

**నక్సల్స్ ఎన్ కౌంటర్ పై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ...**

నక్సల్స్ చంపింది ఎవరిని? పేదలు, ఆదివాసీ బిడ్డలనే కదా? మావోయిస్టులను సమర్ధించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చిట్టెం నర్సిరెడ్డి, శ్రీపాదరావు, రాగ్యానాయక్ సహా ఎంతో మందిని నక్సల్స్ చంపారు. డ్యూటీ చేస్తున్న పోలీసులను కూడా నక్సల్స్ పొట్టనపెట్టుకుంటున్నారు కదా? పొట్టకూటి కోసం డ్యూటీ చేస్తున్న వాళ్లను చంపితే మాట్లాడరా? చనిపోయినోళ్లంతా ప్రజలే కదా? తెలుగు వాళ్లే కదా?

దేశాన్ని రక్షించే ఆర్మీ, చట్టాన్ని కాపాడే పోలీసుల చేతుల్లోనే తుపాకీ ఉండాలి. అట్లా కాకుండా పర్మిషన్ లేకుండా ఎవరి చేతిలో తుపాకీ ఉన్నా సంఘ విద్రోహ శక్తిగానే భావిస్తాం. అందుకే తుపాకీ విడిచి లొంగిపోవాలని కోరుతున్నాం. అట్లా కాకుండా తుపాకులతో మేం కాలుస్తూనే ఉంటాం... మీరు మాత్రం చర్చలకు పిలవాల్సిందేనంటే వినే పిరికిపంద ప్రభుత్వం మాది కాదు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో అమిత్ షా నాయకత్వంలో 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించి తీరుతాం. జాతీయ జెండా ఎగరనీయని, ఎన్నికలే జరపనీయని, ఆదివాసీ అమాయకబిడ్డలను చంపేటోళ్లను ఏమనాలి? ఏ దేశపోళ్లు అనాలే... మీరే చెప్పండి.

గ్రామ పంచాయతీలకు ఒక్క పైసా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే దమ్ములేక రకరకాల సాకులు చెబుతోంది. గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులిస్తోంది కేంద్రమే. అయినా కేంద్రం ఏమీ ఇవ్వడం లేదని తిట్టడం సిగ్గు చేటు. రబీ సీజన్ లో 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపితే... 2.05 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మిగిలింది. ఆ యూరియాను ఏం చేశారో చెప్పడం లేదు. పంపిణీ చేసిన యూరియాను ప్లాన్ ప్రకారం సరఫరా చేయడం లేదు. పైగా యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నా పట్టించుకోరు. నిన్ననే మిర్యాలగూడలో ఎమ్మెల్యే గన్ మెన్ లారీ యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలించబోవడమే ఇందుకు నిదర్శనం. అసలు కాంగ్రెస్ కు ప్లానే లేదు. రబీ యూరియా వినియోగంపై లెక్కాపత్రం లేదు. ఇదేమని అడిగితే... కేంద్రాన్ని బదనాం చేయడమే పెట్టుకున్నరు. ఇకనైనా కేంద్రాన్ని బదనాం చేయడం పక్కనపెట్టి యూరియా విషయంలో రైతులు పడుతున్న బాధను అర్థం చేసుకుని ప్రణాళిక ప్రకారం పంపిణీ చేయాలని కోరుతున్నా అని తెలిపారు.



# ధాన్యం కొనుగోళ్లలో కోత!..



**మొదటిపేజీ తరువాయి**

పిడుగు పడినట్టే అనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**కోటి టన్నులు కొనుగోలు చేసేదెవరు?**

ఈ వానకాలంలో ఇప్పటివరకు 66 లక్షల ఎకరాల్లో వరి సాగైనట్టు వ్యవసాయ శాఖ తన నివేదికలో వెల్లడించింది. ఈ లెక్కన ఎకరానికి సగటున 23 క్వింటాళ్ల ధాన్యం దిగుబడిని అంచనా వేసినా 151 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని భావిస్తున్నారు. ఇందులో సర్కారు 52 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. దీనిపై సివిల్ సప్లయ్ అధికారులు స్పందిస్తూ... ఇది చాలా తక్కువ లక్ష్యమని, దీనిని పెంచాలని కోరినట్టు తెలిసింది. దీనిపై ఎఫ్‌సీఐ అధికారులు స్పందిస్తూ.. 'ముందు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయండి.. ఒకవేళ ఇంకా వస్తే అప్పుడు చూద్దాం' అని అన్నట్టు తెలిసింది. దీంతో రైతులు పండించిన మిగిలిన సుమారు కోటి టన్నుల ధాన్యాన్ని ఎవరు కొనుగోలు చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

**కాంగ్రెస్ సర్కారు వైఫల్యమేనా?**

రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం, వైఫల్యం రైతులకు శాపంగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర ధాన్యం కొనుగోళ్ల టార్గెట్‌ను తక్కువగా పెట్టడానికి కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. సర్కారు పక్కా ప్రణాళికతో వ్యవహరించి కేంద్రానికి నివేదికలు పంపిస్తే కొనుగోలు లక్ష్యం ఇంత తగ్గేదికాదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత సాగు లెక్కల ప్రకారం ఈ సీజన్‌లో ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు లేకుండా కొనుగోలు చేస్తే 90 లక్షల టన్నుల నుంచి కోటి టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనాలున్నాయి. రైతులు పండించే మొత్తం 150 లక్షల టన్నుల ధాన్యంలో 30 లక్షల టన్నులు మిల్లర్లు, వ్యాపారులు కొనుగోలు చేసినా, మరో 20 నుంచి 25 లక్షల టన్నులు రైతులు తమ అవసరాలకు నిల్వ చేసుకుంటే మిగిలిన కోటి టన్నులు సర్కారు కొనుగోలు చేయాల్సి వస్తుంది. అలాంటిది 52 లక్షలకే పరిమితం చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీని తూతూ మంత్రంగా అమలుచేస్తున్న సర్కారు.. దీని నుంచి తప్పించుకోవాలనే ఆలోచనలో ఉన్నట్టు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత వానకాలం బోనస్ పైసలను మూడు నెలల తర్వాత చెల్లించిన సర్కారు.. మొన్నటి యాసంగి బోనస్ పైసలను ఇప్పటివరకూ చెల్లించలేదు. సుమారు రూ.1,200 కోట్ల బకాయిలున్నాయి. బోనస్ వస్తుందన్న ఆశతో ఈ వానకాలంలో రైతులు భారీగా సన్నాలు సాగు చేశారు. సుమారు 60% సన్నాలు సాగు చేసినట్టు అంచనా. దీంతో కొనుగోలు కేంద్రాలకు సుమారు 4050 లక్షల టన్నుల సన్న ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే ప్రభుత్వం బోనస్ కింద రైతులకు రూ.2వేల కోట్ల నుంచి రూ.2,500 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత బకాయిలు రూ.1,200 కోట్లు చెల్లించలేక ఆపసోపాలు పడుతున్న సర్కారు.. రూ.2వేల కోట్లు చెల్లించడం కష్టమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో భాగంగానే ధాన్యం కొనుగోళ్లలో కోత పెడితే... బోనస్ భారం తగ్గించుకోవచ్చనే ఆలోచనలో సర్కారు ఉన్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే కేంద్రం 52 లక్షల టన్నుల కొనుగోలుకు ఆమోదం తెలిపితే, రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపడంలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# తెరపైకి కేసీఆర్ విజిలెన్స్ రిపోర్టు?

- **ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై సీఎం రేవంత్ కీలక చర్చలు**
- **బీఆర్ఎస్ కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్ వెలికితీత**
- **ప్రైవేట్ కాలేజీల అవకతవకలపై విద్యార్థి సంఘాల ఆందోళన**
- **నకిలీ సిబ్బంది, సౌకర్యాల లోపంపై ప్రభుత్వ ఆరా**

**హైదరాబాద్ సెప్టెంబర్ 15(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించుకున్నట్లు స్పష్టంగా తేలినట్టు తెలుస్తోంది.

విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలించేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై



కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలి

- **శాసనసభ అదనపు కార్యదర్శిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**
- **10 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లిన బీఆర్ఎస్**
- **మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పిందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**

**హైదరాబాద్ సెప్టెంబర్ 15(సిద్దిపేట పవర్):**

పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ సభాపతికి విజ్ఞప్తి చేసినట్లు తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు శాసనసభ ప్రాంగణానికి వెళ్లి శాసనసభ అదనపు కార్యదర్శి ఉపేందర్ రెడ్డిని కలిశారు.

బీఆర్ఎస్ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసిందని శాసనసభ అదనపు కార్యదర్శికి తెలియజేశారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణను అధికారులు తమకు తెలియజేశారని, వారి వివరణపై బీఆర్ఎస్ పార్టీ నిర్ణయాన్ని తెలియజేయడానికి మూడు రోజులు గడువు ఇచ్చారని జగదీశ్ రెడ్డి మీడియాకు తెలిపారు.



# ఒక ఇంట్లో ఉన్నప్పుడు చిన్నచిన్న గొడవలు సహజం.. బజారున పడొద్దు

**మొదటిపేజీ తరువాయి**

జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరం అనాథగా మారిందని, నగరాన్ని పట్టించుకునే నాథుడే కరవయ్యాడని తీవ్రంగా ధ్వజమెత్తారు.

వర్షాలకు నగరంలో ముగ్గురు యువకులు కొట్టుకుపోయి మరణిస్తే వారిని పరామర్శించేందుకు ఒక్క మంత్రి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం ముగ్గురు మంత్రులను నియమించిన ప్రభుత్వం, వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. తాము 36 ఫ్లైఓవర్లు నిర్మిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం రోడ్ల మీద గుంతలు కూడా పూడ్చలేని దుస్థితిలో ఉందని విమర్శించారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, నేరాల రేటు 41 శాతం పెరిగిందని ఆరోపించారు. చందానగర్‌లో పట్టపగలే ఒక నగల దుకాణంలో దోపిడీ జరగడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తాము కొనసాగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు లేవని చెప్పి దాన్ని మూసివేసిందని కేటీఆర్ మండిపడ్డారు.

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటనతో 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందన్నారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గన్‌మన్ ఒక లారీ యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకున్నాడని, గన్‌మనే ఇలా చేస్తే ఇక ఎమ్మెల్యే ఎంత అవినీతికి పాల్పడి ఉంటారో అర్థం చేసుకోవచ్చని ఆరోపించారు.

కేసీఆర్ హయాంలో లక్ష మందికి ఇంటి పట్టాలు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వేల ఇళ్లను కూలగొట్టిందని, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని కేటీఆర్ నిలదీశారు. ఉపఎన్నికల తర్వాత ఇప్పుడు తిరుగు



తున్న మంత్రులెవరూ కనిపించరని, ప్రజల కష్టాల కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.

# ప్రైవేట్ కాలేజీలు మూతపడే పరిస్థితి

**మొదటిపేజీ తరువాయి**

స్పష్టత కొరవడిందని మండిపడ్డారు. ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లిన సీఎం రూ. వందల కోట్లు రిలీజ్ చేస్తామని అన్నారని, కానీ రీయింబర్స్ మెంట్ బకాయిలు మాత్రం విడుదల చేయడంలేదని ఫైరయ్యారు. తక్షణమే ఈ బకాయిలు మంజూరు చేయాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్షాన్ని ఆయన ఖండించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయలు రూ.8 వేల కోట్లు పైగా ఉన్నప్పటికీ, రెండేళ్లుగా ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని ఆయన విమర్శలు చేశారు. విద్యా వ్యవస్థను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయలు రిలీజ్ చేయడంతో పాటు కొత్త భవనాల నిర్మాణం వేగవంతం చేయాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు.



# రూ. 10 కోట్లకు బండి సంజయ్‌పై కేటీఆర్ పరువు నష్టం దావా

**మొదటిపేజీ తరువాయి**

ఆధారాలు లేకుండా తీవ్రమైన ఆరోపణలు చేశారని, దీనివల్ల తన ప్రతిష్ఠకు భంగం కలిగిందని ఆరోపిస్తూ కేటీఆర్ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు.


తనపై చేసిన ఆరోపణలకు సంబంధించి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరుతూ కేటీఆర్ తరఫు న్యాయవాదులు ఆగస్టు 11న బండి సంజయ్‌కు లీగల్ నోటీసు పంపారు. అయితే, ఆ నోటీసులకు బండి సంజయ్ స్పందించకపోవడంతో పాటు, క్షమాపణ చెప్పడానికి నిరాకరించడంతో కేటీఆర్ న్యాయపోరాటానికి దిగారు. ఈ క్రమంలోనే ఆయన సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

ఈ దావాలో కేటీఆర్ పలు కీలక విషయాలను ప్రస్తావించారు. బండి సంజయ్ తనపై చేసిన ఆరోపణలకు గాను బేషరతుగా, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో తన పరువుకు నష్టం కలిగించేలా ఎటువంటి వ్యాఖ్యలు, ప్రసంగాలు, ప్రచురణలు చేయకుండా బండి సంజయ్‌ను నిరోధిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. అలాగే, ఇప్పటికే ఆన్‌లైన్ వేదికలు, సామాజిక మాధ్యమాలు, ఇతర వార్తా మాధ్యమాలలో ఉన్న పరువు నష్టపరిచే కథనాలు, వీడియోలు, పోస్టులను తక్షణమే తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని తన పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు.





# పెద్దల కమాల్.. పేదల భూములు ఢమాల్!..



## అధికార పార్టీ నేతల కోసం రీజినల్ రింగ్ రోడ్డు అష్ట వంకరలు!

**ట్రిపుల్ ఆర్ కొత్త అలైన్‌మెంట్‌లో విచిత్రాలు.. 2-3 కి.మీ పక్కకు!**
**కాంగ్రెస్ నేతల కోసం మార్పులు.. 'బిగ్ బ్రదర్స్' భూ దందా!!**
**రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో వేల ఎకరాల 'అసైన్డ్'కు ఎసరు**
**మాడ్గులలో 'ముఖ్య'నేత బంధువుల పొలంలోంచి రింగ్ రోడ్డు**
**దాన్ని తప్పించి, రైతుల భూములపైకి మళ్లిస్తూ కొత్త అలైన్‌మెంట్**
**మరో రెండుచోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోసం మెలితిరిగిన 'రింగ్'**
**వికారాబాద్ పరిధిలో ఏకంగా 7 కిలోమీటర్లు జరిగిన రహదారి**
**గతంలో ఓ మాజీ ఎంపీకి చెందిన 200 ఎకరాలపై ప్రభావం**
**ఆయన భూముల్ని కాపాడేందుకు రెండోసారి 5 కి.మీ పక్కకు**
**ఈసారి ముగ్గురు కాంగ్రెస్ నేతల భూముల్లోంచి ట్రిపుల్ ఆర్**
**వారినీ తప్పించేందుకు మరో 2 కి.మీ జరిగిన అలైన్‌మెంట్**

**రింగు రోడ్డు అలైన్ మెంట్‌కు.. కాంగ్రెస్‌కు అవినాభావ సంబంధం ఉన్నట్టు చరిత్ర తిరగేస్తే అర్థమవుతుంది. ఇతర పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు రింగు రోడ్లకు ఒక అలైన్‌మెంట్ ఖరారైతే.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అది నాదస్వరం ఊదితే తాచుపాములా నాట్యమాడుతుంది. ఒకచోట కిలోమీటరు జరిగితే.. ఇంకోచోట ఐదారు కిలోమీటర్ల దూరం పాకుతుంది. పాత అలైన్‌మెంట్‌లో పెద్దోళ్ల భూముల్లోంచి సాగే రింగు రోడ్డును కాంగ్రెస్ సర్కారు కమాల్ చేసి.. సన్న, చిన్నకారు రైతుల భూముల్లోకి మలుపుతుంది. నెత్తీనోరు కొట్టుకొంటూ బక్క రైతు దిక్కుతోచక చూస్తుంటాడు. చివరికి కాంగ్రెస్ నేతలే రంగంలోకి దిగి రూపాయి బదులు రూపాయిన్నర పరిహారమిస్తామని నమ్మబలికి ఉన్న జాగను గుంజుకుంటారు. పేద రైతుల భూముల్లోంచి దూసుకుపోయే విశాలమైన రింగు రోడ్డు కాస్తా పెద్దల భూములకే వన్నె తెస్తుంది. భవిష్యత్తులో వాణిజ్య సముదాయాలు, విల్లాలు, అపార్ట్‌మెంట్లు ఇలా విశ్వ నగరాలను తలపించే ఆకాశహర్మ్యాలు ఆ భూముల్లో వెలుస్తుంటే రింగు రోడ్డుకు భూములిచ్చిన రైతులు అక్కడే ఉపాధి కోసం వెతుకులాడుకుంటారు.**

హైదరాబాద్ సెప్టెంబర్ 15(సిద్దిపేట పవర్):

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూపొందించిన ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను గతేడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం 'ముఖ్య'నేత బంధువులతో పాటు పలువురు అధికార పార్టీ నేతల భూములను తప్పించేందుకు అష్ట వంకరలు తిప్పడాన్ని 'నమస్తే తెలంగాణ' వరుస కథనాలతో వెలుగులోకి తెచ్చింది. రంగారెడ్డి జిల్లాలో 13 కిలోమీటర్ల మేర పేదల భూముల్లోకి జరిగిన అలైన్‌మెంట్.. వికారాబాద్ జిల్లా కొచ్చే సరికి ఐదు కిలోమీటర్ల మేర జరగడం వెనక మతలబును బహిర్గతం చేసింది. దీంతో కమిటీలంటూ కాలయాపన చేసిన ప్రభుత్వ పెద్దలు చివరకు అదే అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పులు చేస్తే క్యాబినెట్ ఆమోదం కూడా లభించింది. రెండో అలైన్‌మెంట్‌లోనూ వికారాబాద్ ప్రాంతంలో కొందరు కాంగ్రెస్ నేతల భూములపై ప్రభావం చూపుతుండటంతో ఐదు కిలోమీటర్లు జరిగిన అలైన్‌మెంట్‌ను మరో రెండు కిలోమీటర్లు అంటే ఏకంగా ఏడు కిలోమీటర్ల వరకు జరిపారు.

**'రింగు' మాటున 'బిగ్' పాగా**

కేసీఆర్ హయాంలో రూపొందించిన ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చే ప్రక్రియలో తెర వెనుక వేలాది ఎకరాల సమీకరణ జరిగినట్టుగా తెలుస్తున్నది. ముఖ్యంగా రంగారెడ్డివికారాబాద్ జిల్లాల పరిధిలో అలైన్‌మెంట్ మార్పు 'బిగ్ బ్రదర్స్' కనుసన్నల్లో జరిగిందనే ఆరోపణలున్నాయి. రంగారెడ్డి జిల్లా అమనగల్లు మొదలు వికారాబాద్ జిల్లా పూడూరు వరకు అలైన్‌మెంట్‌కు అనుగుణంగా తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేయడంతో పాటు వేలాది ఎకరాల అసైన్డ్ భూములపై పెద్ద ఎత్తున అనధికారిక ఒప్పందాలు చేసుకున్నట్టు తెలిసింది. రంగారెడ్డి జిల్లా పరిధిలోని మాడ్గుల, వెల్దండ మండలాల పరిధిలోని అజలాపురం పరిధిలో ఉన్న కుందారం భూములను అనధికారిక ఒప్పందాలతో చెరబడుతున్న వైనాన్ని గతంలో 'నమస్తే తెలంగాణ' వెలుగులోకి తెచ్చింది. ఇదేరీతిన పేద ఎస్సీ, ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూములను వేలాది ఎకరాల మేర అనధికారిక ఒప్పందాలతో తమ గుప్పిట్లో పెట్టుకున్నారనే ఆరోపణలున్నాయి. వికారాబాద్ జిల్లా పరిధిలో ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు వెనక ఓ నియోజకవర్గ ఎమ్మెల్యే జిల్లా అభివృద్ధి కోసమే అలైన్‌మెంట్ మార్పు చేయించామని ప్రచారం చేసుకుంటున్నా అసలు విషయం మరొకటి ఉందనే చర్చ జరుగుతున్నది.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే భూములు కోల్పోతున్న కాంగ్రెస్ బడా లీడర్లు రీజినల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మార్పు చేసేలా పావులు కదిపారనే ప్రచారం జరుగుతున్నది. ఒక్క పూడూరు మండలంలోనే 12 గ్రామాల మీదుగా రీజినల్ రింగ్‌రోడ్డు వెళ్లేలా కొత్త అలైన్‌మెంట్ ఖరారు చేశారు. ఇందులో అత్యధికంగా పేద రైతుల భూములే ఉండగా రియల్ ఎస్టేట్ వెంచర్లకు మాత్రం ఈ మార్పుతో భారీ డిమాండ్ వచ్చింది. పూడూరు మండలంలోని ఎన్కెపల్లి సమీపంలో 100 ఎకరాల్లో వెలసిన మైరాన్ హోం వెంచర్‌తోపాటు డెక్కన్ ట్రయల్స్ రిసార్ట్, ఊటీ గోల్ఫ్ కౌంటీకి చెందిన భూములకు నష్టం జరగకుండా అలైన్‌మెంట్ మార్పులు చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పూడూరు గ్రామ పరిధిలోని జనప్రియ రియల్ ఎస్టేట్ వెంచర్, మంచన్‌పల్లి శివారులో వెలసిన గిరిధర్ ప్రాజెక్ట్స్ రియల్ ఎస్టేట్ భూములు ఇంచు కూడా కోల్పోకుండా కొత్త అలైన్‌మెంట్ మార్చినట్టు ప్రచారం జరుగుతున్నది. అలైన్‌మెంట్ మార్పులో సదరు రియల్ ఎస్టేట్ వెంచర్ల నిర్వాహకుల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ బడా నాయకులకు ముడుపులు ముట్టినట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ముచ్చటగా మూడోసారి మార్పు**

వికారాబాద్ జిల్లా వైపు ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ తీరు మరో వింతగా తయారైంది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రంగారెడ్డివికారాబాద్ జిల్లాల సరిహద్దుల్లోని చేవెళ్ల మండల పరిధిలో నుంచి అలైన్‌మెంట్ ఖరారు చేశారు. దీని ద్వారా పలువురు నేతలు భూములు కోల్పోవాల్సి వచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత అలైన్‌మెంట్‌ను చేవెళ్ల మండల పరిధి నుంచి వికారాబాద్ వైపు ఏకంగా ఐదు కిలోమీటర్లు జరిపినట్టు తెలిసింది.


కొందరు నేతల భూములను కాపాడేందుకు ఈ అలైన్‌మెంట్ మార్చగా మారిన అలైన్‌మెంట్ కూడా పలువురు కాంగ్రెస్ నేతల భూముల మీదుగా వెళ్లింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన సీనియర్ నేత ఒకరి భూము లు ఉండగా ఆయనతో పాటు కాంగ్రెస్ 'పెద్ద' ఒకరి భూము లు, మాజీ ఎమ్మెల్యే భూములున్నాయి. మూ డోసారి అలైన్‌మెంట్‌ను వికారాబాద్ వైపు మరో రెండు కిలోమీటర్లు జరిపారు. దీంతో ఏకంగా ఏడు కిలోమీటర్లు పాకిన అలైన్‌మెంట్‌తో పలువురు అధికార పార్టీ నేతల భూములు సేఫ్‌గా మిగలడమే కాదు.. వారితో పాటు వికారాబాద్ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే, ఓ కలెక్టర్ భూములకు కూడా డిమాండ్ పెరిగినట్టు తెలుస్తున్నది.

**ఎమ్మెల్యే వెంచర్ సేఫ్.. రైతులు బలి**

ఇది నల్లగొండరంగారెడ్డి జిల్లాల సరిహద్దు లో ఉన్న ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే వెంచర్. గతం లో ఇక్కడి కొన్ని ప్లాట్ల మీదుగా అలైన్‌మెంట్ ఖరారు కాగా ఆ సమయంలో సదరు నేత బీఆర్ఎస్‌లోనే ఉన్నారు. రేవంత్ ప్రభుత్వం వచ్చాక అలైన్‌మెంట్‌ను కిలోమీటరు దూరానికి మార్చడంతో ఇప్పుడా వెంచర్ సేఫ్ కాగా, బక్క రైతుల భూములు పోతున్నాయి.








**పేద రైతుల భూముల్లోకి జరిపి..**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల పరిధిలోనూ ట్రిపుల్ ఆర్ పేద రైతుల భూముల్లోకి పాకింది. నాడు ఖానాపూర్ మీదుగా అలైన్‌మెంట్ చేయగా అప్పటి ఎమ్మెల్సీ భూములకు నష్టం కలుగుతున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించింది. ఇప్పుడాయన కాంగ్రెస్ ఎమ్మెల్యే కావడంతో ఇక్కడి నుంచి అలైన్‌మెంట్ దూరం జరిగింది.

**ఏకంగా ఏడు కిలోమీటర్ల దూరం**

వికారాబాద్ జిల్లా వైపు ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ తీరు వింతగా మారింది. బీఆర్ఎస్ హయాంలో చేవెళ్ల మండల పరిధి నుంచి అలైన్‌మెంట్ ఖరారు చేస్తే కాంగ్రెస్ వచ్చాక దాన్ని వికారాబాద్ వైపు ఏకంగా ఏడు కిలోమీటర్లు జరిపింది. పలువురు కాంగ్రెస్ కీలక నేతల భూములను కాపాడేందుకే ఇంత దూరం అలైన్‌మెంట్‌ను మార్చినట్టు తెలుస్తున్నది.

**రింగులు తిరిగిన అలైన్‌మెంట్!**

ఇది రంగారెడ్డి జిల్లా మాడ్గుల గ్రామ పరిధిలో కేసీఆర్ హయాంలో ప్రతిపాదించిన ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్. రేవంత్ సర్కారు వచ్చిన తర్వాత దీన్ని మార్చింది. ఈ భూమికి అవతల 23 కి.మీటర్ల దూరం నుంచి ఖరారు చేసింది. ఎందుకంటే గతంలో మార్కు చేసిన ఈ భూమి 'ముఖ్య'నేత అత్యంత సమీప బంధువుది. దాన్ని కాపాడేందుకు చంద్రాయణ్‌పల్లి, కలకొండ గ్రామాల నుంచి అలైన్‌మెంట్ చేయడంతో సన్న, చిన్నకారు రైతులు తమ భూముల్ని కోల్పోవాల్సి వస్తున్నది.

**కేసీఆర్ 'మార్కు' చెరిపేయడమంటే ఇదేనా?!**

ఇది రంగారెడ్డి జిల్లా మాడ్గుల గ్రామ పరిధిలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్. ఈ మేరకు క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే చేసి ఇలా గుర్తు కూడా చేశారు. ఇది పేదరైతు భూమా? భూస్వామిదా? అనేది చూడలేదు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇక్కడినుంచి వెళ్లాల్సిన ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చింది.

ఈ భూమికి అవతల 23 కిలోమీటర్ల దూరంలో నుంచి అలైన్‌మెంట్ ఖరారు చేసింది. ఇదేదో సాంకేతిక సమస్య కాదు. గతంలో మార్కు చేసిన ఈ భూమి 'ముఖ్య'నేత అత్యంత సమీప బంధువుది. మాడ్గుల పరిధిలో 'ముఖ్య'నేత బంధువులెవరో తెలంగాణ సమాజానికంతటికీ తెలుసు. ఈ భూములను కాపాడేందుకు చంద్రాయణ్‌పల్లి, కలకొండ తదితర గ్రామాల నుంచి అలైన్‌మెంట్‌ను ఖరారు చేయడంతో సన్న, చిన్నకారు రైతులు తమ భూముల్ని కోల్పోవాల్సి వస్తున్నది. ఉన్న ఒకట్రెండు ఎకరాల భూమిని ప్రభుత్వం ట్రిపుల్‌ఆర్ కోసం తీసుకోవడంతో ఆ ప్రాంత రైతులు గగ్గోలు పెడుతున్నారు. మారిన అలైన్‌మెంట్‌తో సదరు 'ముఖ్య'నేత బంధువుల భూములు లక్షణంగా ఉండటమే కాదు.. సమీపం నుంచే రింగు రోడ్డు వెళ్లడంతో ఈ భూముల ధర అనేక రెట్లు పెరిగింది. ఇది చాలదన్నట్టు గ్రీన్‌ఫీల్డ్ హైవే సైతం ఈ భూములకు మరో మణిహారంగా మలిచారు.

**కాంగ్రెస్ ఎమ్మెల్యే కోసం పేద రైతులకు పొట్టు**

ఇది కూడా నల్లగొండరంగారెడ్డి జిల్లాల సరిహద్దులో ఉన్న ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే వెంచర్. సాంకేతికంగా ఇది నల్లగొండ జిల్లా కుర్మేడు గ్రామ పరిధిలోకి వస్తుంది. కేసీఆర్ ప్రభుత్వ హయాం లో దాదాపు 200 ఎకరాల మేర ఉన్న ఈ వెంచర్‌లోని కొన్ని ప్లాట్ల మీదుగానే ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ ఖరారు చేశారు. ఆ సమయంలో సదరు నేత బీఆర్ఎస్‌లోనే ఉన్నారు.

అయినా సాంకేతికంగా అలైన్‌మెంట్ అక్కడి నుంచే ఖరారు చేశారు. కానీ అసెంబ్లీ ఎన్నికల ముందు సదరు నేత కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే అయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రింగు రోడ్డు అలైన్‌మెంట్ మారింది. ఇక్కడి నుంచి అలైన్‌మెంట్‌ను మార్చి సుమారు కిలోమీటరు దూరం అన్నెబోయినపల్లి వైపు మార్చారు. ఇంకేముంది వెంచర్ సేఫ్. కానీ బక్క రైతుల భూములు మాత్రం ఢమాల్. అసలు అలైన్‌మెంట్ ఎందుకు మారిందనేది ఎవరికీ అంతుచిక్కక రైతులు లబోదిబోమంటున్నారు.

**బక్క రైతులపై ఎందుకీ 'కసి'**

రంగారెడ్డి జిల్లా అమనగల్లు మండల పరిధిలో కూడా అలైన్‌మెంట్ తాచుపాములా పేద రైతుల భూముల్లోకి పాకింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఖానాపూర్ మీదుగా ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ ఖరారు చేశారు. ఆ సమయంలో గ్రామానికి చెందిన అప్పటి ఎమ్మెల్సీ భూములకు నష్టం కలుగుతున్నా సాంకేతికంగా అలైన్‌మెంట్ ఖరారు కావడంతో కేసీఆర్ ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించింది.

కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ దాదాపు కిలోమీటరు దూరం అవతలకు జరిగింది. కారణం.. అప్పటి ఎమ్మెల్సీ ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యే. అంతేకాదు.. గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతల భూములు కూడా గత అలైన్‌మెంట్ మేరకు రహదారిలో పోతున్నాయి. దీంతో అలైన్‌మెంట్‌ను మార్చినట్టు స్థానికంగా పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. మారిన అలైన్‌మెంట్‌తో పేద రైతులు తమ భూములను నష్టపోవడం ఒకవంతైతే.. గతంలో నష్టపోవాల్సిన సదరు ఎమ్మెల్యే, వారి బంధువులు, ఇతరులకు చెందిన వందల ఎకరాల భూములకు ఇప్పుడు రింగు రోడ్డు పక్కన భూముల పేరిట భారీ డిమాండ్ వచ్చింది.

# మనసున్న డాక్టర్ కళ్యాణ్ కుమార్

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 15 ప్రతినిధి**



దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరికరాలు విరాళంగా అందజేసిన డాక్టర్ కళ్యాణ్ కుమార్. కొమురవెల్లి.MD మనసున్న వైద్యుడిగా ఖ్యాతి గాంచిన సిద్దిపేట ప్రాంతానికి చెందిన డాక్టర్ కొమురవెల్లి కళ్యాణ్ కుమార్ మరోసారి తన సేవా భావాన్ని ప్రదర్శించారు. తెలంగాణ ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఉన్న ఆయన,గతంలో తాను విధులు నిర్వహించిన సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు రూ.25 వేల రూపాయల విలువైన వైద్య పరికరాలను విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ కు ఆయన 10 స్టెతస్కోప్, 5 గ్లూకోమీటర్లు, 5 బీపీ ఆపరేటర్లు, 10 థర్మామీటర్లు అందజేశారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఈ పరికరాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.డాక్టర్ కొమురవెల్లి కళ్యాణ్ కుమార్ చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిపై వైద్యులు చూపుతున్న అనుబంధం, సమాజంలో మరింత ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

# పాతూరి వెంకటస్వామి గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 15 ప్రతినిధి**

అక్బర్ పేట భూంపల్లి మండలం తాళ్ల పల్లి గ్రామనికి చెందిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట్ స్వామి గౌడ్ గారి తండ్రి రాజా గౌడ్ ఈ రోజు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి గారు.మరియు నియోజకవర్గ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, పాల్గొన్నారు.



# బిజెపి కార్యకర్త కుటుంబానికి అండగా బిజెపి ఎంపీ రఘునందన్ రావు

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి సెప్టెంబర్ 15** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల పరిధిలోని బిజెపి కార్యకర్తకు ఇచ్చిన మాట ప్రకారం అల్వాల గ్రామానికి చెందిన పుల్ల పరశురాములు గత కొంతకాలం క్రితం విద్యుత్ షాక్ తో మరణించిన విషయం తెలుసుకొని మెదక్ ఎంపీ రఘునందన్ పరామర్శించి వారికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన హామీ మేరకు నేడు వారి కుటుంబానికి 50వేల రూపాయలు పరశురాములు కూతురు పేరున డిపాజిట్ చేసిన పత్రాలు బిజెపి మండల అధ్యక్షులు జిగిరి అమర్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మల్లేశం దేవరాజు కుమార్ స్వామి నంద రెడ్డి అశోక్ స్వామి అల్వాల గ్రామం కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది



# కళా రత్న అవార్డు అందుకున్న పిన్నింటి రత్నం

**సిద్దిపేట పవర్:**





తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శివతేజ జానపద సాంస్కృతిక కళా సంస్థ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జానపద కళోత్సవాల సందర్భంగా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం సాంస్కృతిక సారధి కళా రంగంలో చేస్తున్న సేవలకు కళా రత్న అవార్డ్ ప్రధానోత్సవం చేశారు, సందర్భంగా అవార్డు గ్రహీత పిన్నింటి రత్నం మాట్లాడుతూ ప్రతి ఏటా వివిధ రంగాలకు సేవలందించిన వారిని గుర్తించి అవార్డులు ప్రధానం చేస్తారని నాకు సామాజిక సాంస్కృతిక రచయితల విభాగంలో పిల్లిట్ల యాదగిరి స్మారక ఈ కళారత్న అవార్డు అందజేశారని తెలిపారు, ఈ కార్యక్రమంలో శివతేజ జానపద సాంస్కృతిక కళా సంస్థ అధ్యక్షులు పి ఉమాపతి,సామాజిక వేత్త సాధిక్ అలీ, కరెన్సీ నోట్ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరుశురాం, జనగామ రచయితల సంఘం అధ్యక్షులు నక్క సురేష్ జిల్లా కవులు కళాకారుల అధ్యక్షులు జి కృష్ణ,సాంస్కృతిక సారథి గట్టగల్ల సంజీవ, రాగ సుధా కళామండలి గజవెల్లి ప్రతాప్, గడ్డం రాజు గజవెల్లి శివాజీ గజవెల్లి రాజశేఖర్, గోవర్ధన్ తదితర కళాకారులు పాల్గొన్నారు, ఈ అవార్డు రావడం పట్ల జిల్లా కవులు కళాకారులు సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

## పెన్షన్ ల విషయం లో ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి

- **పెన్షన్ ల విషయం లో ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి**
- **చేర్యాల లో MRPS అధ్వర్యంలో తహసీల్దార్ కి వినతి**

**చేర్యాల, సెప్టెంబర్ 15 (సిద్ధిపేట పవర్)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ లు పెంచాలని, MRPS అధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు..ఈ సందర్భంగా MRPS నాయకులు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, పెన్షన్ ల పెంపు ను కూడా ఆనందంగానే మార్చేసింది అని అవేదన వ్యక్తం చేశారు..వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 లకు పెంచుతామని, వృద్ధులు పెన్షన్ 2000 ల నుండి 4000 లకు పెంచుతామని చెప్పి, గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక వారిని పట్టించుకోవడమే మానేసింది..పెన్షన్ ల పెంపు తక్షణమే అమలు చేయకపోతే MRPS అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసనలు నిర్వహిస్తామని తెలియజేశారు..కార్యక్రమంలో మల్లిగారి యాదయ్య Msp జిల్లా కో ఇంచార్జి విజయ్ కుమార్, Mrps రాష్ట నాయకులు సనవాల ప్రసాద్, Mrps జిల్లా ప్రధాన కార్యదర్శి గడిపే బాల్ నర్సయ్య, Mrps డివిజన్ నాయకులు మాదాసు యాదయ్య, Mrps సీనియర్ నాయకులు కోకొండ రవీందర్, అధికార ప్రతినిధి బంగారుగల్ల కిరణ్ పాల్గొన్నారు.




## వెంటనే బ్యాంకు మేనేజర్‌ను కావాలి


**దుబ్బాక సిద్ధిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 15 ప్రతినిధి** అక్బర్ పేట భూంపల్లి పల్లి మండల పరిధిలోనిచిట్టాపూర్ గ్రామీణ బ్యాంకులో.మేనేజర్ లేక కనీసం నెలరోజులు అవుతున్న పట్టించుకోని వైనం దీనివలన చాలామంది రైతులు నష్టపోతున్నారు అసలే.. రెన్యువల్. సమయం అయినందువలన. రైతులు.. సకాలంలో రెన్యువల్ చేసుకోకపోతే .వడ్డీ రెండంతలు కట్టి నష్టపోతున్నారు ఇప్పటికైనా బ్యాంకు యాజమాన్యం స్పందించి చర్యలు తీసుకోగలరు. లేకపోతే కన్స్యూమర్.ఫోరంలో కేసు ఎదుర్కొనవలసి.వస్తుంది.బ్యాంకు. సంబంధించిన పై అధికారులతోనిఈరోజు మాట్లాడడం జరిగింది.ర్యాకం శ్రీరాములు బీ ఆర్ఎస్ పార్టీ



జిల్లా కార్యదర్శి. వెంటనే బ్యాంకు మేనేజర్ నియమించాలని ఆయన కోరారు. గత నెల రోజుల నుంచి బ్యాంకులో మేనేజర్ లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు

## పద్మశాలి మండల అధ్యక్షుడుగా ఎర్రగుంట వేణుగోపాల్ ఎన్నిక

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** తెలంగాణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ ఆదేశానుసారం జగదేవపూర్ మండల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జగదేవపూర్ మండల కేంద్రంలోని మార్కండేయ ఫంక్షన్ హాల్ లో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఎర్రగుంట వేణు గోపాల్ ఎన్నిక ను రాష్ట్ర కార్యదర్శి ఎర్రగుంట శ్రీనివాసు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. మండల ఉపాధ్యక్షుడీగా చంద్రమౌళి కార్యదర్శి మంత్రి జయరాములు సహాయ కార్యదర్శిలు తలకొక్కుల సత్యనారాయణ ఎన్నికయ్యారని అన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి మండల అధ్యక్షులు ఎర్రగుంట వేణు మాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి సంఘం పద్మశాలి సంఘం నాయకులు ఎన్నుకున్నందుకు పద్మశాలిల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ప్రతి మండలానికి పద్మశాలి సంఘం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలిలు ఏకమై తమ హక్కుల సాధనకై ప్రతి ఒక్క పద్మశాలి కృషి చేయాలని అన్నారు.తమని ఎన్నుకున్నందుకు ప్రతి పద్మశాలి కష్టసుఖాలలో తను తోడై ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పేర్ల సత్తయ్య కందుల బాల్ రాజు డాక్టర్ లక్ష్మణ్ పేర్లే నరసింహులు దండే కిష్టయ్య పేర్ల లక్ష్మినారాయణ బడెంగుల బాల్ నర్సయ్య నారా వేణుగోపాల్ హనుమల్ల సిద్ధులు ఎస్. బిక్షపతి డి యాదగిరి చిలుముల మధు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిన చేసిన తాజా మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 15 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మునిసిపల్ పరిధిలోని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఉదయం చెల్లాపూర్ రెండవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి బాధితుడు కొండే అంజయ్య కు మంజూరైనా సీఎంరిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేశారు ఈ కార్యక్రమం లో నాయకులు కొండే దేవి రెడ్డి,ఒగ్గు రాములు,ఆకుల ఆజి మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం పెన్షన్లు పెంచే వరకు విశ్రమించం

- **ప్రభుత్వం పెన్షన్లు పెంచే వరకు విశ్రమించం**
- **నంగునూరు తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**
- **ఎం ఎం ఎస్ పి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పెర్కాపరశురాములు,**

**నంగునూరు, సెప్టెంబర్ 15( సిద్దిపేట పవర్ )** ప్రభుత్వం వికలాంగుల, మహిళల వృద్ధుల, బీడీ కార్మికుల పెన్షన్లు పెంచే వరకు విశ్రమించ బోమని ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు పెరిక పరశురాములు, మాదిగ వికలాంగుల పోరాట సమితి నాయకులు కట్కూరి యాదగిరి అన్నారు. నంగునూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం రోజు మహా ధర్నా కార్యక్రమం వి హెచ్ పి ఎస్ సి హెచ్ పిఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా జరిగే మహాధర్నా కార్యక్రమంలో భాగంగా నంగునూరు మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత గీత బీడీ కార్మికుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు పెర్క పరశురామ్ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు కట్కూరి యాదగిరి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి ఖేమాసారం అశోక్ నంగునూరు ఎంఎస్పి మండల అధ్యక్షులు దేవులపల్లి బాలరాజు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి ఆరేపల్లి కనకయ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెన్షన్ల పెంపు ఇప్పటివరకు పెన్షన్లు పెంచలేదు 21 నెలలు గడుస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను చేయుట పెన్షన్ దారులను పట్టించుకోవడం లేదు ఇది వీరికి తీవ్ర అన్యాయం చేసిన వారు అవుతున్నారు కాబట్టి ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6000 రూపాయలు వృద్ధులు వికలాంగులు



ఒంటరి మహిళలు చేనేత గీత బీడీ కార్మికులకు 4000 రూపాయలు వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తున్నాం గొప్ప మానవతావాది పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసి పెన్షన్లు పెంచే వరకు విశ్రమించం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దేవులపల్లి హరిబాబు దేవులపల్లి శంకర్,వృద్ధుల హక్కుల పోరాట సమితి నాయకులు,చింతల యాదయ్య, దేవులపల్లి చంద్రయ్య,సిర్రం పోచయ్య,దేవులపల్లి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## వారాంతపు సంత కనీస వసతులు లేని మిరుదొడ్డి సంత

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 15 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రతి ఆదివారం సంత జరుగుతుంది ఈ సంతకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కొనుగోలుదారులు. అమ్మకం దారులు ఎక్కువ సంఖ్యలో వస్తూ ఉంటారు. పోతూ ఉంటారు కానీ ఈ మార్కెట్లో కనీస వసతులు లేవని చిరు వ్యాపారులు ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న సరైన వసతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలుదారులకు అమ్మకం దారులకు టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని మహిళా వ్యాపారస్తులు సొంత మొదలై నుంచి అయిపోయేదాకా మహిళా వ్యాపారస్తుల ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయంలో మహిళా వ్యాపారస్తులు అటు కొనుగోలుదారులు ఇటు వినియోగదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వసతులు మాత్రం నీళ్లు పైసా వసూల్ థాయ్ బజార్. ఇకనైనా అధికారులు మిరుదొడ్డి మార్కెట్ ను చొరవ తీసుకుని మెరుగైన నూతన హంగులతో వసతులు కల్పించాలని అధికారులకు రాజకీయ నాయకులకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

మిరుదొడ్డి వారాంతపు సొంత జరుగుతున్న తరుణంలో రోడ్డుపైన భారీగా వాహనాలు మోహరించి ట్రాఫిక్ సమస్య ఎక్కువ ఉందని వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నామని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయ్యా అధికారులారా ఒకసారి మిరుదొడ్డి కూరగాయల మార్కెట్ యార్డ్ ను వచ్చి చూసి అందులో ఉన్న సమస్యలను తెలుసుకుని టాయిలెట్స్ను నిర్మించి మార్కెట్ ను మరింత అభివృద్ధి చేయవలసిందిగా మిరుదొడ్డి మండల కేంద్రం ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారు.



## గాంధీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన పి.వై.ఎల్

- **సమస్యల పరిష్కారానికి సూపరింటెండెంట్ హామీ**
- **ఆసుపత్రి వద్ద ధర్నా పిలుపు విరమణ**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 15 ( సిద్దిపేట పవర్ ):** గాంధీ హాస్పిటల్‌లో నెలకొన్న సమస్యలపై ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) ధర్నాకు పిలుపునివ్వగా, సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ప్రతినిధి బృందాన్ని చర్చలకు ఆహ్వానించారు. దీంతో ధర్నాను విరమించిన పి.వై.ఎల్ నాయకులు సోమవారం సూపరింటెండెంట్ తో సమావేశమై 18 డిమాండ్లను ప్రస్తావించారు. ఓపి కౌంటర్ల సంఖ్య పెంపు, కాజువాలిటీ విభాగంలో డాక్టర్లు నర్సులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు, ప్రభుత్వమే అన్ని రకాల మందులు ఉచితంగా ఇవ్వడం, ప్రైవేట్ మెడికల్ షాపులను తొలగించడం, స్కానింగ్‌ఎక్స్ రే సదుపాయాలను పెంచడం, బార్‌కోడ్ యూరిన్ శాంపిల్స్, వీల్‌చైర్లుస్ట్రెచర్ల సంఖ్య పెంపు, రోగుల బంధువులకు కనీస వసతులు కల్పించాలన్నారు. అలాగే ఉచిత టాయిలెట్లు, ఎం.సి.హెచ్ భవనంలో కుర్చీలు ఏర్పాటు, ఆర్.ఎం.ఓ లు బాధ్యతగా వ్యవహరించడం, పార్కింగ్ సక్రమంగా అమలు, సూచిక బోర్డులు ఏర్పాటు, సెక్యూరిటీశానిటరీ సిబ్బందికి ప్రత్యేక రూములు, సకాలంలో జీతాలు వంటి కీలక డిమాండ్లు ప్రతిపాదించారు. సూపరిండెంట్ వాణి ఈ డిమాండ్లపై సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం పరిధిలో ఉన్న అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని, మిగిలిన వాటిని నెలరోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల జీతాలు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటామని కూడా తెలిపారు.ఈ సమావేశంలో టి.యు.సి.ఐ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కె.ఎస్. ప్రదీప్, పి.వై.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రవి కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు బి.ఎస్. కృష్ణ, కొల్లూర్ భీమేష్, ఉపాధ్యక్షులు కుంబోజీ కిరణ్, మల్లేష్, సహాయ కార్యదర్శి బాలు, కోశాధికారి ప్రకాష్, సభ్యులు కొల్లూర్ శంకర్, వంకాయల సురేష్, రాజు, అంజి, టి.యు.సి.ఐ నాయకుడు తలారి వెంకటేష్ పాల్గొన్నారు





## 2008–2009 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**దుబ్బాక, సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 15: ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని ఆకారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 20082009 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని పాత జ్ఞాపకాలను మరిచిపోలేని కను విందుగా మార్చుకున్నారు.ఈ సందర్భంగా వారి పాఠశాల రోజుల అనుభవాలు, గురువుల బోధన, స్నేహబంధాలు గుర్తుచేసుకుంటూ ముచ్చటించారు.సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు పరస్పర పరిచయాలు పెంపొందించుకొని, ప్రస్తుతం ఆరంభించిన తమ వృత్తి జీవితం, సాధించిన విజయాలను పంచుకున్నారు.ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ కలయికలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు,వినోదాత్మక ఆటలు కూడా చోటుచేసుకున్నాయి.గురువులను స్మరించుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు, సమాజానికి ఉపయోగపడేలా ఒక పూర్వ విద్యార్థుల సేవా వేదికను ప్రారంభించాలనే నిర్ణయానికి వచ్చారు.ఈ విధంగా 20082009 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సాదరంగా విజయవంతమైంది.భాగస్వామ్యం అయినా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 20082009 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు వేణు మాధవ్, శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పలువురు పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వంలో సంక్షేమం బందు, అభివృద్ధి బందు

- **BRSV రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్**

**చేర్యాల, సెప్టెంబర్ 15 (సిద్దిపేట పవర్)**

కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాలు చాలా ఉన్నాయి అని వాటికి మాత్రం నిధులు లేవు అని BRSV రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు ఆరోపించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లులు ఇవ్వట్లేదని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ బందు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఆపేయడంతో కాలేజీలు బందు, విద్యార్థులకు నిరుద్యోగ భృతి బందు, జాబ్ క్యాలెండర్ బందు, ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు బందు, నిధులు లేక గ్రామాల్లో పారిశుద్ధ్యం బందు, డీజిల్ పోయించేందుకు కూడా డబ్బులు లేక చెత్త ఎత్తే ట్రాక్టర్లు బందు,రైతులకు రుణ మాఫీ బందు, పంట బోనస్ బందు, వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా బందు.. పంట పండిద్దామంటే చివరకు అన్నదాతకు యూరియా బందు, 22 నెలల కాంగ్రెస్ పాలనలో సంక్షేమం బందు, అభివృద్ధి బందు.. ఎక్కడ చూసినా బందు, బందు, బందు అని తెలిపారు. మీ అసమర్థ



పాలనను చూసి అన్ని వర్గాల ప్రజలు విసిగి వేసారి పోయారు అని, మీకు పాలనకు స్వస్తి చెప్పే రోజులు తొందరలోనే ఉన్నాయి అని పర్వతాలు యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

## ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో భాగంగా తీసుకువచ్చిన ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాల నిర్వహించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ ను బ్రతికించాలని అంగన్వాడి పొట్ట కొట్టే విధానాలు మానుకోవాలని అన్నారు తెలంగాణ ప్రభుత్వం ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యా పేరుతో ఐదు సంవత్సరాలలో పిల్లలను విద్యాశాఖ అప్పగించడం ద్వారా అంగన్వాడీ వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని అన్నారు అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ కనీస వేతన 18వేల రూపాయలు ఈ ఎస్ ఐ పి ఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ జీవో నెంబర్ 8 సవరణ చేసి ఖాళీ పోస్టుల భర్తీ చేయాలని, 24 రోజుల సమయం వేతనం ఇవ్వాలని అన్నారు మూడు నెలల పిఆర్సి, మినీ సెంటర్లకు 11 నెల ఏరియల్సు ఇవ్వాలని డిమాండ్ చేశారు సీనియార్టీ పట్టి ఇంక్రిమెంట్ అమలు చేయాలని, ఐసిడిఎస్ మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 25న జరుగు చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, యూనియన్ నాయకులు అంజలి నాగరాణి స్వాతి దివ్య పద్మ మీరాబాయి వినోద సువర్ణ నాగరాణి ఉమాదేవి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు

- **కుమ్మరి భీమయ్య సేవలు చిరస్మరణం**
- **భీమయ్య ను యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**ఒక మనిషిని వంద సంవత్సరాలు గుర్తుపెట్టుకోవాలంటే అతను వంద సంవత్సరాలు బతకాల్సిన అవసరంలేదని, అతను చేసిన సేవలు, ఆశయాలు, ప్రజల కోసం పోరాడిన విధానం అతనిని ఎప్పటికి గుర్తుండేలా చేస్తాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలలో భాగంగా కామ్రేడ్ కుమ్మరి భూమయ్య సస్మరణ సభకు హాజరైన ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ దౌలాపూర్ గ్రామంలో గత ఇరవై సంవత్సరాల క్రితం కుమ్మరి భూమయ్య నాలుగు సార్లు సర్పంచ్ గా గ్రామ ప్రజలకు ఎన్నో సేవలను అందించారని, ఇప్పటి యువతకు ఆదర్శ ప్రాయమైన సర్పంచ్ గా నిలిచారని, అలాగే తన ముప్పై సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో ఎక్కడ అన్యాయానికి తావు లేకుండా సుపరిపాలన అందించి, ఒక్క రూపాయి కూడా తనకోసం గాని తన కుటుంబం కోసం సంపాదించుకోలేదని అన్నారు. సర్పంచ్ పదవికి వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి కుమ్మరి భూమన్న అని, ఆయన మరణించి ఇరవై సంవత్సరాలు గడుస్తున్నా కానీ రాష్ట్రంలోని నలుమూలల నుంచి వచ్చిన వివిధ పార్టీల ముఖ్య నాయకులు ఆయనను ఈ రోజు స్మరించుకున్నారన్నారు. దౌలాపూర్ చుట్టుపక్క గ్రామాల ప్రజల మనసుల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయిన మహానేత కుమ్మరి భూమన్నా అని, అతని ఆశయాలను కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. భౌతికంగా మనకు ఆయన దూరమైన గాని ప్రజల మనసులు గెలుచుకుని, వారి మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నాయకుడు భూమయ్య అని కొనియాడారు. ఈ సస్మరణ సభ కార్యక్రమానికి కుమ్మరి భూమయ్య కుటుంబ సభ్యులు భార్య, కొడుకులు, కోడల్లు, మనవరాల్లు, బిఆర్ఎస్ నేత కొట్టాల యాదగిరి, బిజెపి నేత జస్వంత్ రెడ్డి, దౌలాపూర్ మాజీ ఎంపీటీసీ కొన్నే జయమ్మ, కాంగ్రెస్ నాయకుడు బంగారు రెడ్డి, సిపిఐ ముఖ్య నాయకులు, నేతలు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

- **టోకెన్లు తీసుకునేందుకూ పడిగాపులు**

జగదేవపూర్ మండల కేంద్రంలో రైతులకు సరిపడా యూరియా అందించాలని కోరుతూ సోమవారం జాతీయ రహదారి పై ధర్నాకు దిగారు. ఈ క్రమంలో రైతులు వేకువజామునే సొసైటీ కార్యాలయం వద్దకు చేరుకోగా యూరియా బస్తాలు, టోకెన్లు ఇవ్వకపోవడం తో వివిధ గ్రామాలకు చెందిన రైతులు కలిసి వెళ్ళి గాంధీ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. రైతులకు బాసటగా నిలిచినబీఆర్ఎస్ పార్టీ నాయకులు సీఎం డౌన్ డౌన్ అంటూ రైతులు ఆందోళన చేశారు.



# కూరపాటిబంగారయ్య కుటుంబాన్ని పరామర్శించిన సోలిపేట సతీష్ రెడ్డి

**దుబ్బాక సిద్ధిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 15 ప్రతినిధి** దుబ్బాక మున్సిపల్ పరిధిలోలచ్చపేట గ్రామం 12వార్డ్ లో తాజా మాజీ కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన సోలిపేట దుబ్బాక నియోజకవర్గం దుబ్బాక మునిసిపల్ పరిధిలోని లచ్చపేట వార్డ్ మాజీ కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య వాళ్ల తల్లి చనిపోయిన విషయం తెలుసుకుని వారిని,వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి వారితో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు..



# మాట ను ఇచ్చారు..నిలబెట్టుకోవడం మరిచారు

- **MRPS మండల అధ్యక్షుడు గడిపే రవి**



**చేర్యాల, సెప్టెంబర్ 15 (సిద్ధి పేట పవర్)**మద్దూరు మండల కేంద్రంలో స్థానిక MRO ఆఫీసు ముందు MRPS అధ్వర్యంలో పెన్షన్ ల పెంపు కొరకు ధర్నా నిర్వహించారు..ఈ సందర్భంగా MRPS మద్దూరు మండల అధ్యక్షులు గడిపే రవి మాట్లాడుతూ పెన్షన్ లు పెంచుతామని మాట ఇచ్చిన ఈ ప్రభుత్వం, ఆ మాట ను ఎపుడూ మర్చిపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు.. అదే విధంగా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 4000 ఉన్న పెన్షన్ ను 6000 లకు పెంచాలని, 2000 లు ఉన్న పెన్షన్ ను 4000 లకు పెంచాలని గడిపే రవి డిమాండ్ చేశారు..MRPS జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతంగా చేస్తామని తెలిపారు..అనంతరం మద్దూరు మండల తహసీల్దార్ కి వినతి పత్రాన్ని అందచేశారు..కార్యక్రమంలో వృద్ధులు,వికలాంగులు,వితంతువులు, MRPS నాయకులు పాల్గొన్నారు

# ప్రచురణార్థం

- **పెన్షన్లు పెంచకుంటే ప్రభుత్వాన్ని గద్దె దించుతాం**
- **ప్రభుత్వం స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం**
- **ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు**

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** వికలాంగులు వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేతివృత్తుదారుల ఆసరా పింఛన్దారుల పింఛన్లు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో జగదేవపూర్ మండల తాహసిల్దార్ కార్యాలయ ముట్టడి విజయవంతంగా ముట్టడి జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మరిచి వికలాంగులను చేయూత పింఛన్దారులను మోసం చేస్తుందని అన్నారు. మా ప్రభుత్వం రాగానే మొదటి నెల నుంచి 4016 ఉన్న వికలాంగుల పింఛను 6016 ఇస్తామని చేయూత పింఛన్లు అన్నిటిని 2016 నుండి 4016 కీ ఇస్తామని చెప్పి ఇప్పటికీ 20 నెలలు గడుస్తున్న పెన్షన్ పెంచలేదని వాపోయారు. గత రెండు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ ధరలు అనేక పోరాటాలు సభలు చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరు వచ్చినట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పెన్షన్లు పెంచకుంటే కొత్త పెన్షన్ ఇవ్వకుంటే అన్ని వర్గాలను కలుపుకొని రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుదామని హెచ్చరించారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి వికలాంగులు వృద్ధులు వితంతువులు బీడీ కార్మికులు చేతివృత్తుల కార్మికులు పెన్షన్లు తీసుకునే ప్రతి ఒక్కరు కొత్తగా పెన్షన్ల అప్లై చేసుకునే వారు భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం జగదేవపూర్ తహసిల్దార్ కి వినత వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలోవి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూమా దేవదానం మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు మాసపాక యాదగిరి వి హెచ్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండ్రు ఉప్పలయ్య ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు జంగని బాలకిషన్ ఉపాధ్యక్షులు కర్రయ్య ఎం ఎస్ పి గడ్డం వెంకటేష్ ఎమ్మార్పీఎస్ వట్టిపల్లి గ్రామ అధ్యక్షులు కుమార్ తిగుల ఆంజనేయులు విహెచ్పిఎస్ మండల బాలకిషన్ పోసాన్ పల్లి రమేశ్, పోసాన్ పల్లి కిష్టయ్య సాయిలు ఉపాధ్యక్షులుకడప కుమార్ తిగున్నసాపూర్ గ్రామ అధ్యక్షులు మాసపక నరసింహులు జేఏసీ ఉపాధ్యక్షులు యాదగిరి వృద్ధులు వితంతువులు వికలాగులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించండి

- **కొడంగల్‌లో సీఎం రేవంత్ ఇంటి ముట్టడి**
- **పోలీసుల కళ్ళు కప్పి ముఖ్యమంత్రి ఇంటికి అంగన్‌వాడీలు**
- **అడ్డుకున్న పోలీసులు, అరెస్ట్**
- **టీచర్లను పోలీస్ స్టేషన్‌లకు తరలింపు**
- **పోలీసుల తీరుపై దిష్టిబొమ్మల దహనానికి సీఐటీయూ పిలుపు**







**వికారాబాద్, సెప్టెంబర్15(సిద్ధిపేట పవర్) :**

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన వికారాబాద్ జిల్లా కొడంగల్ లోని సీఎం ఇంటిని అంగన్వాడీ టీచర్లు ముట్టడించారు. సిఐటియు పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి టీచర్లు చలో కొడంగల్ కు పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి భారీగా అంగన్వాడీ టీచర్లు కొడంగల్ నియోజకవర్గం కేంద్రానికి తరలి వెళ్లడానికి ప్రయత్నించారు. ఈ సమాచారం అందుకున్న జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమై కొడంగల్ వెళ్తున్న అనేకమంది అంగన్వాడీ టీచర్లను పోలీసులు వారి వారి మండలాల్లోనే అరెస్టు చేశారు. వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి రాష్ట్ర యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడికి ప్రయత్నించారు. ముందుగా పోలీసులు కొడంగల్ పట్టణంలో అనేకమంది అంగన్వాడీ టీచర్లను ముందు జాగ్రత్త చర్యగా అరెస్టు చేసి కొడంగల్ పోలీస్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు అంగన్వాడి టీచర్లను అడ్డుకోవడంలో దౌరుకు ప్రవర్తించారని వారు ఆరోపించారు. మహిళ అంగన్వాడి టీచర్లను అడ్డుకోవడానికి మహిళా పోలీసులను పంపకుండా మగ పోలీసులను పంపి మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించారని వారు ఆరోపించారు. పోలీసుల పెనుగులాటలో అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయ లక్ష్మి తో పాటు ఇద్దరు అంగడి వాడి టీచర్లు స్వల్పంగా గాయపడ్డారని వివరించారు. అంగన్వాడీల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసుల ప్రవర్తనకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలలో అంగన్వాడీల ఆధ్వర్యంలో మంగళవారం దిష్టిబొమ్మల దగ్ధం కార్యక్రమం చేపడుతున్నట్లు తెలియజేశారు చేయడంలో అయినా కొంతమంది అంగన్వాడి టీచర్లు పోలీసుల కళ్ళు కప్పి కొడంగల్ లో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడి చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడి టీచర్లు నినాదాలు చేశారు. అంగన్వాడి టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన విద్యా విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సీఎం ఇల్లు ముట్టడికి వెళ్లిన అంగన్వాడీ టీచర్లను అరెస్టు అనంతరం వ్యక్తిగత పోటీపై వదిలివేశారు. వివిధ పోలీస్ స్టేషన్లో అంగన్వాడీ టీచర్లపై పోలీసులు కేసులు నమోదయినట్లు తెలుస్తుంది.





# ఎంపీ మాధవనేని రఘునందన్ రావును కలిసిన గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మెదక్ పార్లమెంట్ సభ్యులను కలవడం జరిగిందని అన్నారు. మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజా సమస్యలపై పోరాడాలని స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని తెలపారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ ఎల్కంటి సురేష్ మండల సినియర్ నాయకులు కర్నాల శ్రీనివాస్ మండల ప్రధానకార్యదర్శి ఇప్ప స్వామి మండల ఉపాధ్యక్షులు భీనమైన ప్రభాకర్ భీమ్ కుమార్ శాతం స్వామి బిజెవైయం నాయకులు అనిల్ మండల నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మాశాలి యువజన సంఘం అధ్యక్షులుగా రామకృష్ణ

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**జగదేవపూర్ పద్మాశాలి యువజన మండల అధ్యక్షుడిగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వీరబత్తిని రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల యువజన ప్రధాన కార్యదర్శి బాలిందల తూకరం సోమవారం జగదేవపూర్ మండల కేంద్రంలో పద్మాశాలి సంఘం మండల అధ్యక్షుడు యర్రగుంట్ల వేణు గోపాల్ ఆధ్వర్యంలో యువజన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మాశాలిలు ఆర్థికంగా, రాజకీయంగా రాణించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సభ్యులు బాలిందల తూకరం శ్రీశైలం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

